



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
మే 14, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# నీట్ రద్దుతో దేశవ్యాప్తంగా కలకలం

మోదీ ప్రభుత్వ వైఫల్యమే

## కారణం సీఎం రేవంత్

**ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారం**

**భాజపా-భారాస పాలనల్లో ఒకే తరహా వైఫల్యాలంటూ విమర్శలు**

**'పేపర్ లీక్ డికేడ్'గా మారిందన్న కాంగ్రెస్ ఆరోపణ**

**జాతీయ పరీక్షల విశ్వసనీయత కాపాడాలని డిమాండ్**

**తెలంగాణ విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా**



హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఘటన మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తీవ్ర విమర్శలు చేశారు. పోటీ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వ్యవస్థీకృత అవినీతి, నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో సీఎం మాట్లాడుతూ, ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల ప్రతిభ, కష్టానికి విలువ లేకుండా పోతోందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ వైఫల్యాల కారణంగా వారి కలలు ఛిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీలు, పరీక్షల రద్దులు, అవినీతి వ్యవహారాల్లో భాజపా, భారాస మధ్య పోలికలు ఉన్నాయని ఆరోపించారు. "నీట్ రద్దు.. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన పెద్దనోట్ల రద్దును గుర్తు చేస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును లీకేజీలతో చీకట్లోకి నెట్టేస్తున్నారు. యువతను తీవ్ర నిరాశ, అనిశ్చితిలోకి తోసేస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల కష్టపాటు, ఒత్తిడి, ఆర్థిక భారం తర్వాత పరీక్ష రాసిన విద్యార్థులకు ఈ పరిణామం తీవ్ర మానసిక దెబ్బగా మారిందన్నారు. తల్లిదండ్రులు అప్పులు చేసి, నగలు అమ్మి పిల్లలను నీట్‌కు సిద్ధం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పరీక్ష రద్దుతో వారి ఆశలన్నీ కూలిపోయాయని పేర్కొన్నారు. 2019 నుంచి దేశవ్యాప్తంగా అనేక ప్రధాన పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని, వాటిలో ఎక్కువ ఘటనలు భాజపా పాలిత రాష్ట్రాల్లోనే జరిగాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రాన్ని ప్రస్తావిస్తూ, కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో ఇప్పటివరకు 93 పేపర్ లీక్ ఘటనలు నమోదయ్యాయని తెలిపారు. వీటి వల్ల దాదాపు రెండు కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారని పేర్కొన్నారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నీట్ యూజీ, యూజీసీ నెట్, సీఎస్ఐఆర్ నెట్, నీట్ పీజీ వంటి నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు రద్దు కావడం దేశ విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పోలీసు కానిస్టేబుల్ పరీక్ష రద్దుతో 48



## ఇంధన పొదుపు దిశగా సీఎం కాన్వాయ్‌కు కత్తెర

**రేవంత్ వాహనశ్రేణి 9 నుంచి 3కు కుదింపు సూచనలు**

**మంత్రుల కాన్వాయ్‌లలోనూ పైలట్ వాహనాల తొలగింపు**

**ఇప్పటికే ట్రయల్ రన్ నిర్వహించిన భద్రతా విభాగం**

**పెట్రోల్, డీజిల్ వినియోగ నియంత్రణపై ప్రభుత్వ దృష్టి**

**కేంద్ర చర్చల బాటలో తెలంగాణ సర్కారు నిర్ణయం**

**త్వరలో పూర్తిస్థాయిలో అమలుకు అవకాశాలు**

హైదరాబాద్ : పెరుగుతున్న ఇంధన వినియోగం, అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సీఎం కాన్వాయ్‌లో కొనసాగుతున్న తొమ్మిది వాహనాలను మూడుకు కుదించే ప్రతిపాదనపై భద్రతా విభాగం



ఫార్ములా రేస్ కేసులో

## కేటీఆర్‌కు షాక్

**ఏసీబీ చార్జిషీట్‌పై స్పందించిన నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం**

**అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్‌రెడ్డికీ నోటీసుల జారీ**

**జూలై 31న వ్యక్తిగత హాజరు కావాలని ఆదేశాలు**

**రూ.54.89 కోట్ల మళ్లింపుపై అవినీతి అభియోగాలు**

**విదేశీ సంస్థ ఖాతాలకు నిధుల బదిలీపై విచారణ వేగం**

హైదరాబాద్ : ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ కేసులో ఏసీబీ అధికారులు దాఖలు చేసిన చార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుని కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా నోటీసులు జారీ చేసింది. ఈ ముగ్గురూ జూలై 31న కోర్టు ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ కేసులో స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు,



## ఒకవైపు కోర్టులో విచారణ.. మరోవైపు భగీరథ్ కోసం పోలీసుల గాలింపు

**ముందస్తు బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు వాయిదా**

**బాధితురాలి రెండు జనన ధ్రువపత్రాలపై స్పష్టత ఇవ్వాలన్న హైకోర్టు**

**భగీరథ్ కోసం ఢిల్లీ, హైదరాబాద్‌లలో పోలీసుల గాలింపు**

**భగీరథ్‌ను అరెస్టు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు**

**బాధితురాలి వివరాలు పోస్ట్ చేస్తే పోక్సో కేసులు తప్పవని హెచ్చరిక**

హైదరాబాద్: బాలికపై లైంగిక దాడి ఆరోపణలతో పోక్సో కేసు ఎదుర్కొంటున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని భగీరథ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పును నేటికి (శుక్రవారం) వాయిదా వేసింది. ఈ సందర్భంగా బాధితురాలికి సంబంధించిన రెండు జనన ధ్రువపత్రాలలో ఏది సరైనదో తేల్చాలని సూచించింది. ముందస్తు బెయిల్‌కు సంబంధించిన ప్రధాన పిటిషన్‌పై విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. గురువారం జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. భగీరథ్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదిస్తూ తమ క్లయింట్ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, కేవలం అరెస్టు నుంచి రక్షణ మాత్రమే కోరుతున్నామని తెలిపారు. అయితే, ప్రభుత్వ తరఫున, బాధితురాలి తరఫున న్యాయవాదులు దీనిని వ్యతిరేకించారు. నిందితుడు పరారీలో ఉంటూ బెయిల్ కోరడం సరికాదని, బెయిల్ ఇస్తే సాక్షులను, బాధితురాలి కుటుంబాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, బాధితురాలి పక్షం వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. మరోవైపు,

# సుబోధ్ సింగ్ గ్యాంగ్ పనే.. వీడిన కరీంనగర్ జ్యువెలరీ దోపిడీ మిస్టరీ!



**కరీంనగర్ జ్యువెలరీ దోపిడీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్**

**ప్రధాన సూత్రధారి సుబోధ్‌సింగ్ బీహార్ జైలు నుంచే పథకం రచించినట్లు వెల్లడి**

**ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులను గుర్తించిన పోలీసులు**

**బెంగాల్, బీహార్‌లలో నిందితులను పట్టుకున్న ప్రత్యేక బృందాలు**

**మిగిలిన వారి కోసం వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న గాలింపు**

కరీంనగర్ : కరీంనగర్ పట్టణంలో పట్టపగలే జరిగి సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ షాపు దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ దోపిడీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా 'సుబోధ్ సింగ్ గ్యాంగ్'కు చెందిన ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ కేసులో మొత్తం 13 మంది నిందితులను గుర్తించామని, మిగిలిన వారి కోసం గాలింపు

తెలంగాణలో కొత్త పార్కింగ్ పాలసీ..

## అడ్డగోలుగా పార్క్ చేస్తే వాహనం వేలానికే!

**తెలంగాణలో కొత్త పార్కింగ్ పాలసీకి ప్రభుత్వ సన్నాహాలు**

**అక్రమ పార్కింగ్ వాహనాలను స్వాధీనం చేసుకోనున్న అధికారులు**

**టోయింగ్, పార్కింగ్ ఛార్జీలతో పాటు పాత చలాన్ల చెల్లింపు తప్పనిసరి**

**నిర్ణీత గడువులోగా తీసుకోకపోతే వాహనాల వేలం**

**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రవాణా శాఖ ముసాయిదా రూపకల్పన**



# ఫ్రెండ్లీ పోలీస్ లకు అందని సరెండర్ బాకీలు..! ఆర్థిక ఇబ్బందుల్లో మన ఖాకీలు!

**కర్తవ్యం లో సింహాలు... కష్టాల్లో దీనులు.!**

**శాంతిభద్రతల రక్షకులపై ఆర్థిక భారం.!**

**ఇంట్లో పిల్లల ఫీజులు.... బయట వడ్డీల బాదుడు.!**

**ఆసుపత్రి ఫీజుల కోసం ఆరాటం.. సరెండర్ నిధుల కోసం పోరాటం.!**

**తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నపాలు.!**

**చెమట చిందించిన చేతికిందని సరెండర్ నిధులు.!**




వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో గణేష్ సాగర్ : తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు చెమట చిందిస్తున్న వారి చేతికి అందని "సరెండర్ నిధులు" రాష్ట్రం నిద్రపోతున్న వారు మేలుకొనే ఉంటారు".. పండుగలకు దూరమై" బంధువుల పలకరింపులకు కరువై" సమాజ రక్షణ కొరకు ప్రాణాలను పణంగా పెడతారు, కానీ నేడు అదే పోలీస్ వ్యవస్థ నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది, "గొంతు విప్పి అడగలేరు".. "అలాగని ఆకలిని భరించలేరు"..




వారికి రావలసిన "సరెండర్ లీవ్" నిధులు మంజూరు కాక వేల సంఖ్యలో పోలీసులు ఆర్థిక ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు, ఒక్కొక్కరికి 3.నుంచి 5.లక్షల రూపాయల వరకు నిధులు విడుదల కావాలి ప్రభుత్వం అర్థం చేసుకోవాలి.!

**సెలవు లేదు దానికి బదులు వచ్చే పైసా లేదు..!**

సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగికి ఆదివారం సెలవు ఉంటుంది, అని అది పోలీసులకు అత్యవసర సమయం ఏడాది అంతా కష్టపడి సెలవలు కూడా వాడుకోకుండా విధుల్లో నిమగ్నమయ్యే పోలీసులకు ఆ మిగిలిపోయిన సెలవులని నగదు రూపకంగా మార్చుకునే అవకాశం ఉంది ఆ నిధులు రాకపోవడంతో ప్రతి ఒక్క పోలీసు ఆర్థికంగా అల్లడిల్లుతున్నారు,

**తల్లితండ్రుల ఆరోగ్యం- పిల్లల స్కూల్ ఫీజు- పోలీసులకు తీరని అప్పులు**

మా పిల్లల స్కూల్ ఫీజులు కట్టాలని సరెండర్ ఫీజులపై నమ్మకం పెట్టుకున్నారు బిల్లులు పెట్టుకొని నెలలు గడుస్తుంది పైసా రాలేదు "శాంతి భద్రతల కోసం లాఠీ పట్టుకొని తలెత్తుకొని పనిచేస్తున్నాము" ఇంట్లో పిల్లల వాళ్ల భార్య ముందు తల దించుకోవాల్సి వస్తుంది ఒక కానిస్టేబుల్ ఆవేదన.!

**తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి నిధులను మంజూరు చేయాలి**

యూనిఫామ్ వెనక ఉన్న మనిషిని గుర్తించాలి.! వారి త్యాగాలకు వెలకట్ట లేకపోయినా.. వారికి రావలసిన న్యాయబద్ధమైన సొమ్మును వెంటనే విడుదల చేయాలి..! కానిస్టేబుల్ కన్నీళ్లు తుడిచే బాధ్యత పాలకులదే..!

# కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తికి బీజేపీ నాయకుల ఘన సన్మానం



కల్వకుర్తి, మే 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ కురుమూర్తి ని బీజేపీ కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. అలాగే పట్టణంలో ఇటీవల స్పోర్ట్స్ బైకులతో త్రిబుల్ రైడింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న యువకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కల్వకుర్తిలో స్పోర్ట్స్ బైకులు కలిగిన వారందరికీ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, సీనియర్ నాయకులు వాగులదాస్ నరేష్ గౌడ్, ఉపాధ్యక్షులు అభి గౌడ్, ప్రధాన కార్యదర్శి నాప శివ, సోషల్ మీడియా నాయకులు లక్ష్మీనారసింహ, భూత్ అధ్యక్షులు కూన ప్రవీణ్, పురం మహేశ్వర్ రెడ్డి, శ్రీధర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఈ కార్లను పొరపాటున కూడా కొనకండి.. కొంటే మీ ప్రాణాలు డేంజర్‌లో ఉన్నట్లే!

కారు కొనేముందు ఈ ఒక్క విషయం చెక్ చేయకపోతే.. మీ కుటుంబం మొత్తం డేంజర్‌లో పడ్డట్టే! ఈ కార్లను పొరపాటున కూడా కొనకండి.. కొంటే మీ ప్రాణాలు డేంజర్‌లో ఉన్నట్లే! కారు కేవలం ప్రయాణ సాధనం మాత్రమే కాదు.. అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం కావాలి. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ సొంత కారు కొనాలని కలలు కంటారు. కానీ కారు కొనేటప్పుడు కేవలం డిజైన్, మైలేజ్ చూస్తే సరిపోదు, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కార్ల భద్రతను పరీక్షించే గ్లోబల్ ఎన్‌క్యాప్ (+చీజూా) సంస్థ క్రాష్ టెస్టుల ద్వారా స్టార్ రేటింగ్స్ ఇస్తుంది. ఈ రేటింగ్‌లో సున్నా (0) స్టార్ వచ్చిందంటే.. ప్రమాదం జరిగినప్పుడు ఆ కారు ప్రయాణికుల ప్రాణాలను ఏమాత్రం కాపాడలేదని అర్థం. మన దేశంలో ఎంతో పాపులర్ అయినప్పటికీ, భద్రత విషయంలో దారుణంగా విఫలమైన కొన్ని కార్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సున్నా స్టార్ రేటింగ్ తెచ్చుకున్న కార్లలో ప్రధానంగా సిట్రోయెన్, మారుతి సుజుకి ఈకో (జువషీ) ముందు వరసలో ఉన్నాయి. సిట్రోయెన్ ఈ-సీ3 ఎలక్ట్రిక్ కారు భద్రత విషయంలో తీవ్రంగా నిరాశపరిచింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో పెద్దల భద్రతలో 0 స్టార్స్, పిల్లల భద్రతలో కేవలం 1 స్టార్ మాత్రమే సాధించింది. క్రాష్ టెస్ట్ సమయంలో కారు నిర్మాణం (స్ట్రక్చర్) పూర్తిగా అస్థిరంగా ఉన్నట్లు తేలింది. ఇక మారుతి సుజుకి ఈకో విషయానికొస్తే, వ్యాపార, కుటుంబ అవసరాలకు ఎక్కువగా వాడే ఈ వ్యాన్ కూడా సేఫ్టీలో 0 రేటింగ్ తెచ్చుకుంది. ఎయిర్ బ్యాగ్స్ ఉన్నప్పటికీ డ్రైవర్ ఛాతీ, మోకాళ్లపై తీవ్ర గాయాలయ్యే ప్రమాదం ఉందని రిపోర్టులు చెబుతున్నాయి.



# లోన్ తీసుకున్న వారికి భారీ షాక్.. ఈ బ్యాంకు వడ్డీ పెంపు..



బ్యాంక్ వివిధ కాలపరిమితుల కోసం MCLR రేట్లలో 5 బేసిస్ పాయింట్ల వరకు పెంపు, తగ్గింపులు అమలు చేసింది. ఈ కొత్త రేట్లు మే నెల నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన తన ఖాతాదారులకు మిశ్రమ వార్తలు తెలిపింది. బ్యాంక్ హోమ్ లోన్లకు సంబంధించిన వడ్డీ రేట్లలో మార్పులు చేసింది. ముఖ్యంగా, 3 సంవత్సరాల మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్‌ను 0.05 శాతం పెంచింది. మరోవైపు, వ్యాపార రుణాలు మరియు కొంతకాలం గల హోమ్ లోన్లపై వడ్డీ రేట్లను 0.05 శాతం తగ్గించింది. దీంతో కొత్తగా లోన్లు తీసుకునే వారికి కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది బ్యాంక్ వివిధ కాలపరిమితుల కోసం రేట్లలో 5 బేసిస్ పాయింట్ల వరకు పెంపు, తగ్గింపులు అమలు చేసింది. ఈ కొత్త రేట్లు మే 7, 2026 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పుల తర్వాత బ్యాంక్ వీజూ= రేట్లు ప్రస్తుతం 8.05 శాతం నుంచి 8.60 శాతం మధ్య ఉన్నాయి. గతంలో ఇవి 8.10 శాతం నుంచి 8.55 శాతం వరకు ఉండేవి. తగ్గింపు ప్రధానంగా స్వల్పకాలిక రుణాలు తీసుకున్న వారికి ప్రయోజనం కలిగిస్తుంది. ముఖ్యంగా వ్యాపార రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ లోన్లు తీసుకున్న కంపెనీలు, అలాగే తక్కువ కాలపరిమితి లోన్లు పొందిన వ్యక్తిగత ఖాతాదారులు దీనివల్ల లాభపడవచ్చు. వీరి లేదా వడ్డీ భారం కొంత తగ్గే అవకాశం ఉంది. అయితే హోమ్ లోన్ తీసుకున్న వారికి మాత్రం ఇది అంత మంచివార్త కాదు. ముఖ్యంగా 3 సంవత్సరాల MCLR పెరగడంతో, భవిష్యత్తులో వారి EMI\T పెరిగే అవకాశం ఉంది.





## చెరువుగట్టు దేవాలయ నూతన చైర్మన్‌గా వరాల రమేష్ ప్రమాణ స్వీకారం

### ప్రమాణ స్వీకారానికి హాజరైన నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

### శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి -గంగాధర్- లక్ష్మణ సాగర్

వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : నల్లగొండ జిల్లా చెరువుగట్టు జడల పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నూతన ఛైర్మన్‌గా వరాల రమేష్ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు భక్తులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరాల రమేష్ గారు మాట్లాడుతూ చెరువుగట్టు దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ శుభ సందర్భంగా ఆయన కుమార్తె గంట నందిని రెడ్డి, అల్లుడు గంట నరేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, లక్ష్మణ్ సాగర్ మరియు భక్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు



## అనాధ విద్యార్థుల కోలాహలం మధ్య హార్దిక్ పటేల్ జన్మదిన వేడుకలు

### ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టిన కృష్ణ గోపాల్ సేవాసమితి



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : వనస్థలిపురంలో సిద్ధిపేట నివాసి అయిన హార్దిక్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా, కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాల విద్యార్థులకు, స్లం ఏరియాలో ఉంటున్న నిరుపేద ప్రజలకు అల్పాహార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పిల్లలు కేక్ కట్ చేసి హార్దిక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ మండుటెండలో కూడా ఈ పేద ప్రజలకు సేవ చేస్తున్న నా అధికారులందరికీ నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. భగవంతుడు వారందరి కోరికలను నెరవేర్చాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు, కోశాధికారి కుష్ అగర్వాల్ మరియు ఇతర సభ్యులు సంజయ్ ధనావత్, సునీల్ దరాడే, ఆకాష్ ధావలే మరియు ఎం. స్వామి కూడా హార్దిక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## టి.ఎస్ మహిళా కమిషన్ సభ్యురాలుగా ఎన్నికైన మహమ్మద్ షకీరా ను సన్మానించిన ఎండి రహీం షరీఫ్

### మైనార్టీలకు అవకాశం కల్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన- ఎండి రహీం షరీఫ్



వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా మహమ్మద్ షకీరా నియామకమైన సందర్భంగా మహమ్మద్ షకీరా ను మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో ఘనంగా స న్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా కమిషన్ సభ్యురాలుగా ముస్లిం మ హిళా షకీరా కు చోటు కల్పించినం దుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు

# విద్యార్థులకు అన్యాయం చేస్తున్న నీట్ పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి....

## ఆర్‌పీఐ (భీంరావ్ అంబేద్కర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 14 : వైద్య విద్యలో ఉత్తరాది విద్యార్థులకు అనుకూలంగా మారి దక్షిణాది విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్న జాతీయ స్థాయి నీట్ పరీక్ష విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆర్‌పీఐ (భీంరావ్ అంబేద్కర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తార్నాకలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, ప్రధాన కార్యదర్శి తోట బాబులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలకు లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరం పొడవునా తీవ్రంగా శ్రమించి పరీక్షలు రాస్తున్నప్పటికీ, ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యా వ్యవస్థ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలకు ప్రశ్నాపత్రాలు అమ్ముతూ కోట్ల రూపాయల అక్రమ దందా సాగుతోందని, ఈ పరిస్థితుల వల్ల ప్రతిభావంతులైన విద్యార్థులు వైద్య సీట్లు కోల్పోయి తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాల్లో విద్యార్థులపై మానసిక ఒత్తిడి మరింత పెరుగుతోందన్నారు. ఇప్పటికే అనేకసార్లు నీట్ పరీక్షల్లో అవకతవకలు వెలుగుచూసినా కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ నేతృత్వంలో సమర్పించిన సిఫారసులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. నీట్ విధానం కారణంగా శిక్షణ కేంద్రాల పేరుతో దేశవ్యాప్తంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని, సాధారణ మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం మొదటి నుంచే నీట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభలో తీర్మానం ఆమోదించిందని గుర్తుచేశారు. గతంలో అమలులో ఉన్నట్లుగా ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా వైద్య విద్య ప్రవేశాలు కల్పించే విధానాన్ని తిరిగి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నీట్ పరీక్ష విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ కోరారు.

# బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి....

## బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి రవితేజ డిమాండ్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 14 : మైనర్ బాలికపై జరిగిన దాడి ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి రవితేజ డిమాండ్ చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన సమావేశంలో బీవీఎం రాష్ట్ర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 8న పదో తరగతి చదువుతున్న 17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఘటన జరిగిన రోజే బాధిత కుటుంబ సభ్యులు మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా, ఈ కేసులో పెద్ద నాయకుల పేర్లు ఉన్నాయని చెబుతూ పోలీసులు ఫిర్యాదు స్వీకరించకుండా గంటల తరబడి వారిని భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. బాధితురాలు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దురదృష్టకరమని, రాజకీయ ప్రభావంతో కేసును బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో కూడా మహీంద్రా విశ్వవిద్యాలయంలో మద్యం మత్తులో ఇతర విద్యార్థులపై దౌర్జన్యంగా ప్రవర్తించిన ఘటనల్లో బండి సాయి భగీరథ్ పేరు వినిపించిందన్నారు. మైనర్ బాలికకు సంబంధించిన ఈ కేసులో కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాల్సి ఉండగా, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తన రాజకీయ ప్రభావంతో తన కుమారుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని భూంపల్లి రవితేజ ఆరోపించారు. ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మౌనం వహించడం సిగ్గుచేటని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ప్రజాప్రతినిధులు పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఒక న్యాయం, రాజకీయ నాయకుల కుటుంబాలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. బాధితురాలికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవీఎం నాయకులు మనోజ్, కిషోర్, పాండు, శ్యామ్, రాహుల్, అవినాష్, శ్రీమాన్, వినయ్, నీలేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు

## రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్ల బందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసిన అసోసియేషన్ సభ్యులు



ఎల్బీనగర్ 14 మే : రాష్ట్రవ్యాప్తంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న బందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రేటర్ హైదరాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. తమ యొక్క సమస్యల పరిష్కార కోసం చేపట్టనున్న బందుకు సంబంధించి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని తమ కార్యాలయంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తాము చేపట్టాబోతున్న నిరవధిక బంధు కార్యక్రమానికి సంపూర్ణంగా సహకరించాలని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సెంట్రింగ్ కార్మికులు కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా రాష్ట్రవ్యాప్తంగా బంధు కార్యక్రమాన్ని ఈనెల 16 నుండి నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక బంధు కార్యక్రమం కొనసాగుతుందని వారు గుర్తు చేశారు. తాము చేపట్టనున్న బంధు కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీ రాజకీయ నాయకులు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎస్.పరశురాం రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ.ప్రవీణ్, హెచ్.ఎఫ్ నగర్ జోన్ చైర్మన్ ఎస్. యాదగిరిది, దిల్ సుఖ్ నగర్ జోన్ చైర్మన్ సిహెచ్. అర్జున్ గౌడ్, బి. బంగారి, మల్లెల శ్రీనివాస్ యాదవ్, ఏ.శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## అల్లిపూర్ సర్పంచ్ గౌతమి -వెంకటేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అల్లిపూర్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా వారోత్సవాలు సందర్భంగా పాఠశాల ఆవరణలో తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం) గ్రామంలో భారీగా 'బడిబాట' ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఆర్ ఎస్ హాజరులో ఉత్తమ ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్మానించారు

### బడిబాట ర్యాలీ

విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు కలిసి గ్రామంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. "సర్కారు బడి – చదువుల గుడి", "బడిలో చేరుదాం – జ్ఞానాన్ని పొందుదాం" అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులను బడికి పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో చదువుకు అర్హులైన ప్రతి బిడ్డ బడిలో ఉండాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినయ్ కుమార్, వివిధ వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం విద్యార్థుల ప్రగతిపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఏఏపీసీ చైర్మన్ అంజలి, ఉపాధ్యాయులు రాజేందర్, వసంతరావు, రవికుమార్, రతిలాల్, రాజశేఖర్, జీవన్ రెడ్డి, వెంకట బాలమురళి, కృష్ణ ప్రసాద్, మల్లారెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్:::::::



దేవరకొండ మే 14 వార్త మిర్రర్: ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రామ్ సింగ్ నాయక్ అన్నారు గురువారం మైనంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మరియు గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి జగదీష్ పంచాయతీ కార్యదర్శి మాసారం అంబేద్కర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంజమ్మ మీనూ స్వాతి గ్రామస్తులు పాల్గొన్నారు.



# సింగరేణి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

వార్త మిర్రర్, మందమర్రి, మే 14:

సింగరేణి అభివృద్ధికి కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి కోరారు. ఏరియాలోని కేకే5 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డ్ గ్రహీతలు ఏడుకోల పవన్ కుమార్, పుల్లూరి లక్ష్మణ్ ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్ట లేనిదని కొనియాడారు. గనిపై పనిచేసే ప్రతి కార్మికుడు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, సంస్థ పురోభివృద్ధికి బాధ్యతగా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు లోబడి, రాబోయే కోల్ బ్లాక్ టెండర్లలో రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొంటుందని మంత్రి స్పష్టం చేశారు. నూతన గనులు ప్రారంభించడం ద్వారానే నిరుద్యోగులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ (ఫేజ్–2): ఆర్కేపీ ఓపెన్ కాస్ట్ ఫేజ్–2 ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందన్నారు. అటవీ శాఖ అనుమతులు రాగానే గని పనులను వేగవంతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మంత్రి మార్గ దర్శకత్వంలో ఏరియాను ఉత్పత్తి, రక్షణలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. శ్రమశక్తి అవార్డు గ్రహీతలు పవన్ కుమార్, లక్ష్మణ్ లు ఇతర కార్మికులకు స్ఫూర్తిదాయకం అని ఆయన స్పష్టం చేశారు. గనిలో భద్రతను పాటిస్తూనే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో కార్మికులు భాగస్వాములు కావాలన్నారు. కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉంటుందనీ ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గాని కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ చేపట్టారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి ఏరియా జిఎం, గని అధికారులతో కలిసి గనిలోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏఐటీయూసీ నాయకులు కంది శ్రీనివాస్, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, కేకే––5 గని మేనేజర్ శంభునాథ్ పాండే, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.






# మాదిగ జేపిసి ఆధ్వర్యంలోడాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

## - దేవరకొండ మాదిగ జేపీసీ ఇంచార్జ్ నాగిళ్ల రవి

దేవరకొండ మే 14 వార్త మిర్రర్:::దేవరకొండ నియోజకవర్గం మాదిగ జేపీసీ ఇంచార్జ్ నాగిళ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేక వందల కేసులు, నిర్బంధాలు ఎదుర్కొని, అందరికంటే ఎక్కువ రోజు జైలు జీవితం గడిపి... తెలంగాణ రాష్ట్రం సాధించి,ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలే ముఖ్యమంత్రులు, మంత్రులు అయ్యి స్వరాష్ట్ర పాలన జరిపించుకోవటానికి మార్గదర్శి అయ్యిన ఉన్నత విద్యావంతుడు డా. పిడమర్తి రవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నల్లగంటి కొండల్ చాట్ల రమేష్ వెంకటయ్య లాలయ్య నారాయణరెడ్డి నాగిళ్ల శివ సాయిలు విజయ్ శీను జన్మదిన శుభాకాంక్షలు శీను ఆంజనేయులు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు . తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న, వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మాజీ మంత్రి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 14

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లింగపూర్, చింతలూర్, కొత్తపేట్ , మూటపల్లి గ్రామాలలో మొక్కజొన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ...వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కడికి అక్కడ అలాగే ఉన్నాయి. కనీసం తూకం కూడా వేయడం లేదు లారీలు రావడం లేదు అని అడిగారు. లారీ ట్రాన్స్ పోర్ట్ వారితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 40% కూడా ధాన్యం తూకం కాలేదు అని అన్నారు. లారీలతో పాటు హమాలి సమస్య ఉంది. ధాన్యం తూకం లేక హమాలికి పని లేక వారు ఉండటం లేదు అన్నారు. అధికారులు ఈ రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపిస్తాం అని అధికారులు ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది తెలిపారు.

# రాజకీయ లబ్ధికోసం కేంద్రీయ విద్యాలయాన్ని వివాదం చేస్తున్నారు

**వాలంతరిని కాపాడే భాద్యత కేంద్రం పై ఉంది**
**ఇంటిగ్రేటెడ్ స్కూల్ తెచ్చాం**
**బీజేపీ పాలిత రాష్ట్రాలలో ధాన్యం కొంటాలేరు**
**నేషనల్ హైవే 61 వంతెనల మంజూరు లేదు, చిత్త శుద్ధితో పని చేస్తున్నాం.**
**రాయికల్ ప్రెస్ మీట్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 14

జగిత్యాల జిల్లా రాయికల్ ప్రెస్ క్లబ్ లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ జగిత్యాలకు నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహకారంతో మంజూరు చేయించడంతో పాటు,ప్రతి పేద విద్యార్థికి పొద్దున్నే బ్రేక్ ఫ్రాస్ట్ టి పాటు దీనితోడుగా ఉన్నత కుటుంబాల విద్యార్థులతో సమానంగా పేద పిల్లల్లకు కూడ సమ్మర్ క్లాప్ స్కూల్ లో ఏర్పాటు చెయ్యడంతో పాటు పదవ తరగతి పెయిల్ అయిన పిల్లల కోసం రెమిడీయస్ క్లాస్ నిర్వహిస్తున్న, ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో మెడికల్ గత ప్రభుత్వం మంజూరు చేసినగాని నిధులు రాకపోతే ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అరవై కోట్ల నిధులు మంజూరు చేసిందని, అదే సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, దాంతో పాటుగా రూరల్ సెల్ఫ్ ఎప్లాయిమెంట్ ట్రయినింగ్ ఇన్స్ ట్యూట్, ఏటీసీ సెంటర్ ఆరు కోట్లతో యూనియన్ బ్యాంకు అప్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ సంయుక్త భాగసౌమ్యంతో దానికి అత్యంత విలువైన స్థలాన్ని దాదాపు కోట్ల విలువగల స్థలం ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. అలాగే అనేక వృతి విద్యా శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు రెండు వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ జగిత్యాలకు వచ్చినది దాంతో పాటుగా ఎంపీ అరవింద్ ను జగిత్యాల నియోజకవర్గంకు నవోదయ స్కూల్ అడిగిన కానీ ఆయనకు ఓట్లు ఎక్కువ వచ్చాయని కోరుట్ల లో నవోదయ ఇచ్చి, తక్కువ ఓట్లు వచ్చాయని చిన్న కేంద్రీయ విద్యాలయం జగిత్యాల నియోజకవర్గానికి ఇచ్చారు. అట్టి స్కూల్ కేవలం డే స్కాలర్ మాత్రమే అందులో ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల పిల్లలకే ప్రాధాన్యత ఉంటుంది, వారికోటా భర్తీ అయ్యాక సీట్లు మిగిలితే ఇతర విద్యార్థులకు అవకాశాశీ వస్తుందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు, కేంద్రీయ విద్యాలయానికి స్థలం కావాలని జిల్లా కలెక్టర్ లేఖలు పంపండం జరిగింది అని నేను ప్రత్యేకంగా మంత్రి ఉత్తంకుమార్ కు విజ్ఞప్తి చేశామని ,ఇంటి గ్రేటెడ్ స్కూల్ నియోజవర్గంలో ఎక్కడయినా భూమి కేటాయించి పెట్టించగల్గుతా కానీ కేంద్రీయ విద్యాలయం చల్ గల్ జీవో తెచ్చారు. చల్గల్ వాలంతారి, కేంద్రీయ విద్యాలయం అడిగిన భూమి వాలంతారి అంటే వాటర్ ల్యాండ్ మేనేజిమెంట్ ట్రేనింగ్ రీసెర్చు ఇన్స్ ట్యూట్ భూమి నీటి పైన పరిశోధన కేంద్రం 1974-75 లో ఇరిగేషన్ వ్యవసాయ ల సంబంధితంగా అప్పటి ఇరిగేషన్ మంత్రి ప్రారంభించారు. అప్పుడు కామెండింగ్ ఏరియా శికాధ రి అన్నారు. అక్కడ చాల వ్యవసాయ నికి సంబంధించి మార్కెట్ యార్డ్ కు ఇచ్చినం రేల్వే లైన్ కు పోయింది. ఇది వ్యవసాయానికి సంబంధించి రైతుల నుండి సేకరించిన స్థలం గతంలో ఇలాంటి ప్రతిపాదన చేస్తే రైతులు ఇది వ్యవసాయ పరిశోధన కె ఉండాలని నిరసన తెలిపారు. మీడియాలో కూడ వచ్చినది. దాంతో అధికారులు పెడింగ్ లో పెట్టారు. అయిన కూడ నేను నాతోపాటు మంత్రి లక్ష్మణ్ కుమార్ తో ప్రభుత్వానికి భూకేటాయింపు కోసం లేఖలు పంపడం జరిగింది. అయిన ఆగింది దాంతో దీన్ని కేంద్ర విద్యాలయం వస్తే మాకు సంతోషంగా ఉంటుంది. గతంతో ఆదివాసీలకు చట్ట బద్దశీగా రావలసిన బోర్నపల్లి-జగన్నాథ్ పూర్ వంతెన నిర్మాణం కోసం గతంలో కేంద్ర గిరిజన శాఖ మంత్రులను కలవడం జరిగింది అయిన కాలేదు. నేనే ఏమైనా రాద్ధాంతం చేసిన్న, మీ ఇంటి ముందువచ్చి ఎందుకు కాలేదు అని ధర్నాచేశామా? ఇదే ఇటిక్యాల బిడ్జి, సింగరావు పెట్ బిడ్జి, అనంతరం బిడ్జిలు వర్షం వస్తే దాటనివ్వవు. ఇవ్వన్ని నేషనల్ హై వె 61 పరిధిలో ఉన్నవి చెయ్యమని అడిగాం, మీరు రెండవసారి ఎంపీ అంతముందు మీ అంకుల్ జీవన్ రెడ్డి రోడ్ల మంత్రి అయిన సమస్యలు పరిస్కారం కాలేదు. కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినాం, ప్రతిదాని రాజకీయాలు చేసి లబ్దిపొందాలి అనుకుంటే ఎట్లా అయిన ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నాం. రేపో మాపో కొద్దీ స్థలాన్ని తగ్గించి ఇంటిగ్రెటెడ్ స్కూల్ తో పాటు కేంద్రీయ విద్యాలయానికి స్థలం ఇవ్వమని నిన్నాకుడ ప్రభుత్వ కార్యదర్శిని కలిసి మాట్లాడిన అయినా భూమి కేటాయింపు జరుగుతది అని ఆశిస్తున్నాం. బిజెపి పాలిత రాష్ట్రాలలో ధాన్యం కొంటాలే రు. నిన్ననే మద్దతు ప్రకటించినాము 2490 మక్కలకు అన్నారు. ఇక్కడ 2400 రూపాయలకు కొంటున్నాం. ఒక్క రాయికల్ మార్కెట్ లో ఇప్పటికి నలభై మూడు వెయ్యిలా క్వింటాళ్లు రైతుల దగ్గర కొన్నాం. గత సంవత్సరం పోల్చితే ఈసారి ఎక్కువ కొనుగోలు చేసాం. ఇప్పటికే ఎక్కువ ధాన్యం ప్రభుత్వశీ కొనుగోలు చేసింది. ఈ లెక్కన రవాణా ఛార్జి తరుగు ముక్కినవి, తరుగు అన్ని తిస్తె క్వింటాల్ కు తేడ 900 వందలనుండి 1000 రూపాయలు నష్టం వస్తుంది. పదమూడు కోట్ల వరకు మక్కల రైతులకే ఇస్తున్నాం, ప్రతి క్వింటాల్ కు వెయ్యి రూపాయల వరకు లాభం అవుతుంది. ఇంక కొనుగోలు చేసే ధాన్యం ఉన్నాయి. ఎంపీ ని అడుగుతున్నా పక్కన బిజెపి అనుబంధ ప్రభుత్వంలో ధాన్యం కొనక అట్టి ధాన్యం తెలంగాణ కు వస్తున్నాయి. మధ్యప్రదేశ్ లో కొనక అక్కడి నుండి మక్కల ధాన్యం తెలంగాణ వస్తుంది. లేదా రైతులకు 2400 కాదు 2800 బయట మార్కెట్ ధర వచ్చేది, అంటే మీ బిజెపి పాలిత రాష్ట్రాలలో రైతుకు లాభం లేదు ,తెలంగాణ రాష్టంలో ప్రతిదానికి అడ్డంకిగా మారారు మీ బిజెపి ప్రజల అసమర్థత వలన మా రైతు లకు నష్టం అవుతుంది, నిజంగా దీక్ష చేస్తాం అంటున్న మీరు అదే చిత్తశుద్ధి మీకు ఉంటే గతంలో మంత్రివర్యులతో మీకున్న సంబంధాలతో కలిసి ఉంటే ఎప్పుడో కేంద్రీయ విద్యాలయం కు భూమి వచ్చేది అని నన్ను పార్టీల పేరుతొ విమర్శించే మీకు చెప్తున్నా ప్రభుత్వం కలిసి పనిచేస్తున్న మీకు పని కావాలని లేదని రాజకీయ లబ్దికోసం నన్ను దోషి గా నిలబెట్టే ప్రయత్నం చెయ్యడం అనేది నేను తీవ్రంగా ఖండిస్తూన్నా వాలంతరిని కూడ కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చెయ్యవలసిన భాద్యత ఎంపీ, జగిత్యాల నాయకుల మీద ఉందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి గంగారెడ్డి, సర్పంచ్ బెజ్జంకి మోహన్, నీరటి శ్రీనివాస్, కౌన్సిలర్ రాజేష్ నాయక్, పల్లి కొండ గంగాధర్, మున్సిపల్ కో అప్షన్ ఇర్ఫాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండపల్లి రవిందర్ రావు, కోల శ్రీనివాస్, గన్నే రాజారెడ్డి, సురేందర్ నాయక్, బొద్దుల శివ, సుధవెని మురళి, వాసం రాజేందర్, ముక్కెర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

సికింద్రాబాద్, మే 14 (వార్తామిర్రర్):

రోడ్డు భద్రతా నిబంధనల అమలులో భాగంగా ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఆకస్మిక లైటింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలను డీసీపీ ట్రాఫిక్-1 అవినాష్ కుమార్, ఏసీపీ ట్రాఫిక్-2 ఏ. శ్రీనివాస్ పర్యవేక్షణలో ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీసులు చేపట్టారు.డ్రైవ్ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేశారు. ఇందులో మూడు ద్విచక్ర వాహనాలు, ఒక నాలుగు చక్రాల వాహనం, ఒక ఆరు చక్రాల వాహనంపై మొత్తం ఐదు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 14

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో గురువారం రాపర్తి సైదులు గౌడ్ మంజుల దంపతుల ఇందిరమ్మ ఇంటిని చైర్మన్ పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ దేప రమ్య తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా మంజూరు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశల వారీగా ఇండ్లు అందజేస్తామని తెలిపారు.అనంతరం రాపర్తి సైదులు గౌడ్ -- మంజుల దంపతులు చైర్మన్ పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్ దేప రమ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ షేక్ కరీం, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు కోలాన్ వినోద, నాయకులు దేప రమ్య రాజు, పదో వార్డు అధ్యక్షుడు పోలోజు శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు కానుగు మధు, రాపర్తి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు..

# నాణ్యమైన బొగ్గు ఉత్పత్తే మల్టీ డిపార్ట్మెంట్ టీం ధ్యేయం

**- సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ**




వార్త మిర్రర్, మందమర్రి, మే 14:

సింగరేణిలో నాణ్యమైన రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాదనే ధ్యేయంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం కృషి చేస్తుందని సింగరేణి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ స్పష్టం చేశారు. జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సంస్థ పరిరక్షణ కోసం నాణ్యమైన రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వినియోగదారులను పూర్తి సంతృప్తి పరిచేలా నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాల్సిన అవసరం సింగరేణి సంస్థపై ఉందన్నారు. బొగ్గు సంస్థల ప్రైవేటీకరణ నేపథ్యంలో ప్రస్తుతం 500 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీతకు ప్రైవేట్ కంపెనీలు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయన్నారు. రానున్న 40 సం,, విపరీతమైన డిమాండ్ ఉందని అదే పరిస్థితిలో పోటీ కూడా తీవ్రం గా ఉంటుందన్నారు. రాబోవు పోటీని తట్టుకొని సింగరేణి సంస్థ మనుగడ సాధించడం కార్మికులు సాధించే బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్మికులు అధిక బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడంతో పాటు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలన్నారు. సంస్థ స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, రక్షణ, కార్మికుల సంక్షేమం, భవిష్యత్తు సవాళ్లను కార్మికులకు వివరించి వారిలో అవగాహన పెంచే లక్ష్యంతో మల్టీ డిపార్ట్మెంటల్ సభ్యులు కృషి చేస్తారన్నారు. గతంలో సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్ పరిధిలోకి వెళ్ళినప్పుడు, మిగతా సందర్భాల్లో మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యుల కృషితో కార్మికులకు సంస్థపై అవగాహన పెంచడంతోపాటు మెరుగైన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం జరిగిందన్నారు దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఈనెల 18 నుండి మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యులు ఏరియాలో పర్యటించి సంస్థ పరిస్థితి, భవిష్యత్ సవాళ్లు వంటివి వివరించి కార్మికుల లో అవగాహన పెంచి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం ధ్యేయం మల్టీ డిపార్ట్మెంట్ సభ్యులు పని చేస్తారన్నారు. కార్మికులు సంస్థ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిగంటలను సద్వినియోగం చేసుకొని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం అవశ్యకతపై పై కార్మిక సంఘాల నాయకులకు, గని డిపార్ట్మెంట్ ఉత్తమ అధికారులు, ఉత్తమ కార్మికులు, పిట్ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసి మల్టీ డిపార్ట్మెంట్ టీం ఏర్పాటుపై వారికి వివరించడం జరుగుతుందన్నారు.కార్మికులు మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యుల సలహాలు సూచనలు పాటించి నాణ్యమైన, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్వోటు జిఎం జి ఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, డీజీఎం పర్సనల్ అశోక్, ఐఈడీ కిరణ్ కుమార్ లు పాల్గొన్నారు.



# వైభవంగా బ్రహ్మంగారి కల్యాణోత్సవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 14

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ప్రథమ కల్యాణ మహోత్సవం బుధవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.?ఘనంగా ఎదురుకోళ్లు కమనీయం కల్యాణంఉదయం నుంచే ఆలయంలో విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో స్వామి, అమ్మవార్లు పెళ్లి పీటలపై మెరిసిపోయారు. భక్తుల 'గోవింద' నామస్మరణతో విశ్వకర్మ కాలనీ మారుమోగింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదనాచారి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువాలతో సన్మానం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రహ్మంగారి కాలజ్ఞానం సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని స్వామివారు ప్రబోధించారని కొనియాడారు.చౌటుప్పల్ మండల విశ్వబ్రాహ్మణ బంధుమిత్రులు అంతా ఏకమై ఇంతటి గొప్ప ఆలయాన్ని నిర్మించి, కల్యాణాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు....

# మిల్లుల వద్ద ధాన్యం లారీల ఆలస్యం సహించం

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 14

రైస్ మిల్లులకు ధాన్యం లోడుతో వచ్చిన లారీలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలపకుండా వెంటనే అన్లోడ్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తో కలిసి చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం లోని మల్లికార్జున రైస్ మిల్లును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లుకు రోజుకు ఎన్ని లారీలు వస్తున్నాయి,అన్లోడ్ చేయడానికి ఎంత సమయం పడుతుందనే విషయాలను ఆరా తీశారు.మిల్లుల్లో సరిపడా హమాలీలు లేకపోతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని, ఏ రోజు వచ్చిన లారీని ఆ రోజే అన్లోడ్ చేసి పంపాలని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద వాహనాలు వేచి ఉండటం వల్ల రైతులకు ఇబ్బందులు కలగకూడదని ఆయన పేర్కొన్నారు.అనంతరం చౌటుప్పల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న ధాన్యం కుప్పలను కలెక్టర్ బృందం పరిశీలించింది. మార్కెట్ యార్డులో ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు, ధాన్యం తేమ శాతం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణాకు అవసరమైన లారీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేస్తామని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలి...

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.బూర్గు కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మే 14 కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ పై లైంగిక దాడికి పాల్పడిన, ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల్ బస్టాండ్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ 17 ఏండ్ల బాలికను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదైనప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కుమారుడి పై వచ్చిన ఆరోపణలు కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.బిబేటి బచావోలిఅని చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఏమీ మాట్లాడట్లేదు, ఫోక్సో కేసు ఉన్న నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు చీక సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం గౌడ్, చీర్క అలివేలు, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రామచంద్రం, బాలగోని బాలరాజు, ఫకీర్ పెంటారెడ్డి, జగ్గం అంజయ్య, పాల్గొనడం జరిగింది..

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్-




వార్త మిర్రర్, మందమర్రి మే 14:ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించి బలోపేతం చేయాల ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అన్నారు. గురువారం చిర్రకుంట గ్రామం లో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత - తిరుపతి తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంద న్నారు.విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించడం జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి చిన్నారులను ప్రభుత్వ బడుల్లో చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సమీనా సుల్తానా, సంతోష్, పంచాయతీ కార్యదర్శి రమేష్ కాంగ్రెస్ నాయకులు ఓదెల సంపత్ రావు దుర్గం సుధాకర్ దుర్గశీ సాగర్, రామటెంకి కమలాకర్, సల్లూరి రాజశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు